క్లుప్తంగా

అరుణాచలంకు ప్రత్యేక బస్సు

ఆత్మకూరురూరల్: కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ నెల 27న ఆత్మకూరు నుంచి అరుణాచలంకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు ఆత్మకూరు ఆర్టీసీ డిపో మేనేజరు కరీమున్నీసా బుధవారం తెలిపారు. రాను పోను టికెట్ ధర రూ.1,400గా నిర్ణయించామన్నారు. ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్ సౌకర్యం కల్పించామన్నారు. మార్గమధ్యంలో కాణిపాకం, సిరిపురం, గోల్డెన్ టెంపుల్ కూడా సందర్శించే అవకాశం భక్తులకు కల్పించామన్నారు. పూర్తి సమాచారం కోసం డిపో మేనేజరు 99592 25645, సంప్రదించాలని కోరారు.

మర్యాదపూర్వకంగా...



నెల్లూరు(సెంట్రల్): రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ వేణుంబాక విజయసాయిరెడ్డిని బుధవారం నెల్లూరులో పలువురు మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఆప్కాఫ్ చైర్మన్ అనిల్‌బాబు ఉన్నారు.

వ్యక్తిపై దాడి

ఆత్మకూరు: టపాసులు కాల్చే విషయంలో ఏర్పడిన చిన్నపాటి వివాదం నేపథ్యంలో ఓ వ్యక్తిపై దాడి చేసిన ఘటన మంగళవారం రాత్రి మండలంలోని బసవరాజుపాళెంలో జరిగింది. ఆత్మకూరు పోలీసుల సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన నాగరాజు ఇంటి వద్ద పలువురు యువకులు టపాసులు కాలుస్తుండడంతో దూరంగా వెళ్లి కాల్చాలని చెప్పాడు. దీంతో వారి మధ్య వివాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో నాగరాజుపై ఆ యువకులు దాడికి పాల్పడ్డారు. బంధువులు అయన్ను ఆత్మకూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నేడు విద్యుత్ నిలిపివేత

ఆత్మకూరు: విద్యుత్ స్తంభాలు, తీగల మార్పు దృష్ట్యా గురువారం పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు టౌన్ ఏఈ లావణ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ప్రజలు సహకరించాలని కోరారు.

బీసీ హాస్టల్లో జిల్లా సంక్షేమాధికారి తనిఖీ

ఆత్మకూరు: పట్టణంలోని కళాశాల బీసీ విద్యార్థుల సంక్షేమ హాస్టల్‌ను జిల్లా సంక్షేమాధికారి వై వెంకటయ్య బుధవారం పరిశీలించారు. ఏబీసీడబ్ల్యూ చల్లా శ్రీదేవితో కలిసి ఆయన హాస్టల్‌లో పరిసరాలను, వంటశాలను, ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం హాస్టల్ ఆవరణలో విద్యార్థులతో మాట్లాడుతూ వసతులపై అడిగి తెలుసుకున్నారు. అద్దె భవనంలో నిర్వహిస్తున్న హాస్టల్ గదుల్లో వర్షా కాలంలో నీరు కారుతున్న విషయాన్ని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆ భవనంపై ప్లాస్టిక్ షీట్ పరిచి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు తమ తల్లితో కలిసి జాయింట్ అకౌంట్ (జేవీడీ) బ్యాంకులో ఓపెన్ చేసుకోవాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

పోలీసులకు యూనిఫాం అందజేత



సంగం: స్థానిక సర్కిల్ కార్యాలయంలో పోలీసులకు కిషోర్‌కుమార్‌రెడ్డి సహకారంతో యూనిఫాం అందజేశారు. పెరమన పంచాయతీ జంగాలదొరువుకు చెందిన దారకం పాటి చిరంజీవి కిషోర్‌కుమార్‌రెడ్డి సహకారంతో మూడేళ్లుగా పోలీసులకు యూనిఫాం అందజేస్తున్నారు.

ప్రాణాలు కాపాడిన యువకులు



గాయపడిన వ్యక్తిని 108 వాహనంలోకి తీసుకెళ్తున్న నిహాల్, తదితరులు

ఆత్మకూరు: అర్ధరాత్రి వేళ తీవ్రగాయాలతో రక్తస్రావం అవుతున్న వ్యక్తిని పలువురు యువకులు కాపాడిన వైనమిది. ఆత్మకూరు పట్టణానికి చెందిన నిహాల్ అనే యువకుడు నెల్లూరు నుంచి అర్ధరాత్రి వేళ ఆత్మకూరు చేరుకున్నాడు. ఆ సమయంలో ఎంజీఆర్ మున్సిపల్ బస్టాండ్ వద్ద ఓ వ్యక్తి తలకు గాయమై రక్తం కారుతూ ప్రాణాపాయ స్థితిలో పడి ఉండడాన్ని చూశాడు. తన మిత్రులు షాజీద్, కార్తీక్, బన్నీ, అజ్జులకు ఫోన్ చేసి పిలిపించి 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. అందరూ క్షతగాత్రుడిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

గ్రామీణ మార్గం సుగమం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం గ్రామీణ మార్గాలను సుగమం చేసింది. దశాబ్దాలుగా సీసీ రోడ్లకు నోచుకోని నియోజకవర్గంలోని పలు పంచాయతీల్లోని కాలనీల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి చొరవతో రూపుదిద్దుకుంటున్నాయి. రూ.కోట్లాది వెచ్చించి వందలాది సీసీ రోడ్లు నిర్మితం కాగా, మరి కొన్ని నిర్మాణంలో ఉన్నాయి. కొద్ది రోజుల్లోనే ఇవి కూడా పూర్తి కానున్నాయి.

- గడప గడపకు మన ప్రభుత్వం చూపించిన మార్గం
- ఎమ్మెల్యే మేకపాటి చొరవతో నియోజకవర్గంలో 443 సీసీ రోడ్లు మంజూరు
- రూ.9.07 కోట్లతో రోడ్ల నిర్మాణాలు
- 284 రోడ్లు ఇప్పటికే పూర్తి
- వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న 159 రోడ్లు



దువ్వూరులో నిర్మించిన సీసీ రోడ్డు

సంగం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ పట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా అటు సంక్షేమ పథకాలను పేద ప్రజలకు తెలుపుతూనే వారు కోరిన విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఓ అవకాశంగా తీసుకున్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఆయన ప్రజలు తమ కాలనీల్లో సీసీ రోడ్లు లేవని విషయాన్ని తెలపడంతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరవుతున్న నిధులతో ఇప్పటి వరకు 443 రోడ్లను మంజూరు చేయించడం జరిగింది. ఇందులో 284 రోడ్ల నిర్మాణాలు ఇప్పటికే పూర్తి కాగా 159 రోడ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. సంక్షేమ పాలనను వివరించడమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా జోరుగా సాగుతూ ప్రజలకు ఉపయోగకరంగా మారాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రజలకు కోరిన చోట రోడ్ల నిర్మాణాలను చేపట్టడం జరిగింది. మండలాల వారీగా రోడ్ల మంజూరు విషయాలను గమనిస్తే అనంతసాగరం మండలానికి ఇప్పటి వరకు 43 సీసీ రోడ్ల నిర్మాణాలు మంజూరు కాగా అందులో 28 రోడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మిగిలిన 15 రోడ్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఏఎస్‌పేట మండలంలో 43కు గాను 15 పూర్తి కాగా 12 వివిధ దశల్లో ఉన్నాయి. ఆత్మకూరు రూరల్‌లో 48 పనులకు గాను 32 పూర్తయ్యాయి. ఆత్మకూరు టౌన్‌లో 64 పనులకు గాను 37, చేజర్లలో 72 పనులకు 52, మర్రిపాడులో 89 పనులకు గాను 47, సంగంలో 84 పనులకు గాను 57 సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మొత్తం మీద 443 పనులకు 284 పనులు పూర్తి కావడం విశేషం. ఇందుకోసం ఇప్పటి వరకు గడప గడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా సుమారు రూ.9.07 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు అధికారులు వివరించారు.



కోలగట్లలో నిర్మించిన సిమెంట్ రోడ్డు

ఎమ్మెల్యే మేకపాటికి ధన్యవాదాలు



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు రోడ్డు వేయాలని అభ్యర్థించాం. వెంటనే స్పందించిన ఆయన రోడ్డు నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయించారు. రోడ్డు పనులు పూర్తి కావడం ఆనందంగా ఉంది. చాలా సంవత్సరాలు రోడ్డు వసతి లేదని చెప్పగానే స్పందించిన ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాము అడగని ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తున్నారు.

– ఎం.రమణమ్మ, దువ్వూరు

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



మా కాలనీలో ఎన్నో ఏళ్లుగా రోడ్డు వసతి లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మా గ్రామానికి వచ్చిన సమయంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయనకు రోడ్డుపై వివరించాను. ప్రస్తుతం రోడ్డు ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

– తలపలకుమారి, గాంధీజనసంఘం

రూ.4,500 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి



కావలి: పట్టణంలోని పదో వార్డులో గడపగడపకు మనప్రభుత్వం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె హార్బర్లతో భారీగా ఉపాధి అవకాశాలు
- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కావలి నియోజకవర్గ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి సుమారు రూ.4,500 కోట్లు కేటాయించినట్లు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 10వ వార్డులో బుధవారం ఎమ్మెల్యే రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావుతో కలిసి గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించే బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో సంక్షేమం సరికొత్త చరిత్ర సృష్టించిందని వివరించారు. ఒక్క కావలి నియోజకవర్గంలోనే సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సుమారు రూ.4,500 కోట్లు కేటాయించినట్లు వివరించారు. పట్టణంలో ఒక్కో వార్డుకు సుమారు రూ.20 కోట్లు వంతున 40 వార్డులకు రూ.800 కోట్లు, మండలాలకు సుమారు రూ.1200 కోట్లు, రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రోడ్లు, వంతెనలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు మరో రూ.2,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పనులు దాదాపుగా పూర్తి అయినట్లు తెలిపారు. పోర్టు ద్వారా రైతుల భూములకు ధరలు రావడంతో పాటు పారిశ్రామిక ప్రగతికి ఊతం ఏర్పడిందన్నారు. పోర్టు, అనుబంధ పరిశ్రమల ద్వారా నియోజకవర్గంలో వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. 1200 పడవలు నిలిపే సామర్థ్యంతో నిర్మించిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ కారణంగా తీర ప్రాంతాల ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు చోటు చేసుకోనున్నట్లు వివరించారు. ప్రతి ఏటా తీరం నుంచే వేలాది కోట్ల మత్స్యసంపద ఎగుమతికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కనుమర్లపూడి వెంకటనారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, కుందుర్తి సునీత తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర ఓటరు జాబితాకు సహకరించండి



సమీక్షిస్తున్న ప్రేమ్‌కుమార్

ఉదయగిరి: సమగ్ర ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలన్నీ సహకరించాలని ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్‌కుమార్ సూచించారు. ఆయన బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తహసీల్దార్లు, బీఎల్వోలతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ బీఎల్వోలు ఇంటింటికీ తిరిగి ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సేకరిస్తారని, రాజకీయ పార్టీల నాయకులు ఇందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వో సానా శ్రీనివాసులురెడ్డి, వివిధ మండలాల తహసీల్దార్లు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై ఆర్డీఓ సమీక్ష

సోమశిల: అనంతసాగరం ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఆత్మకూరు ఆర్డీఓ మధులత ఓటర్ల జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలోని సవరణలను త్వరగా పూర్తి చేయాలని బీఎల్‌ఓలను ఆదేశించారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు బీఎల్‌ఓల వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సుభాషిణి, ఎంఈఓ– 2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీరో డోర్ నంబర్లు లేకుండా ఓటర్ల జాబితా

సంగం: బీఎల్‌ఓలు ఓటర్ల జాబితా తయారీలో జీరో డోర్ నంబర్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దారు నాగరాజు సూచించారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. నూతన ఓటరు నమోదు, సవరణపై వారికి పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీటీ ప్రవీణ్‌కుమార్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

అట్టహాసంగా సహకార వారోత్సవాలు



పీఏసీఎస్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్, సీఈఓ

కావలి: మండలంలోని సర్వాయపాళెం ప్రాథమిక సహకార వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో సహకార వారోత్సవాలను బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. సహకార పరపతి సంఘం చైర్మన్ సూరగాని బ్రహ్మయ్య ఆధ్వర్యంలో సహకార పతాకాన్ని ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూరగాని బ్రహ్మయ్య మాట్లాడుతూ సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో సహకార పరపతి సంఘం సీఈఓ తిరుపాల్‌రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ తుళ్లూరు శ్రీనివాసులు రెడ్డి, డైరెక్టర్ బీ శ్రీనివాసులు, సర్పంచ్ యానాది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కుల గుణగణన సర్వే ప్రారంభం



ఆత్మకూరు మున్సిపల్ 12వ వార్డులో కుల గణన సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్మకూరు: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో బుధవారం కులగణన సర్వే ప్రారంభించారు. జెడ్పీ సీఈఓ చిరంజీవి, బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి, ప్రత్యేకాధికారులు శ్రీహరి, నాగేంద్ర ఈ సర్వే ప్రక్రియను పరిశీలించారు. సీఈఓ చిరంజీవి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రాంతాల్లో కులగణన సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈడీ నిర్మలాదేవి మాట్లాడుతూ ప్రత్యేక యాప్ ద్వారా ఈ కులగణన సర్వే చేసేలా సిబ్బందికి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్ బి నాగేశ్వరరావు, ఆర్ఐ ఖాసీం, సచివాలయ అడ్మిన్ శ్రీలేఖ, వెల్ఫేర్ కార్యదర్శి ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

మేలు జరిగితేనే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయండి



ఆత్మకూరు రూరల్: అప్పారావుపాళెంలో ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీటీసీ



చేజర్ల: చిత్తలూరులో పార్టీ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ తదితరులు



ఆత్మకూరు: సర్వే కిట్‌లు అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు

ఆత్మకూరురూరల్: నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ద్వారా లక్షల రూపాయల లబ్ధి చేకూర్చామని, మీ కుటుంబానికి మేలు జరిగితేనే రానున్న 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేసి గెలిపించాలని ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి అన్నారు. మండలంలోని అప్పారావుపాళెంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఒక్క అప్పారావుపాళెం సచివాలయం పరిధిలోనే ఐదు కోట్ల రూపాయల విలువైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు పెమ్మసాని వేణమ్మ, మండల పరిషత్ ఏఓ శ్రీనివాసులు, ఈఓఆర్‌డీ ఉషారాణి, సచివాలయ కన్వీనర్ హజరత్ నాయుడు, స్థానిక నాయకులు పూర్ణచంద్రరావు, వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

చేజర్ల: కులమతాలు, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చిత్తలూరులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ పూనూరు బాలంగాధర్‌రెడ్డి, ఎంపీడీఓ విజయలలిత, చేజర్ల సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, ఈఓపీఆర్డీ రామయ్య, నాయకులు తెల్లబాటి వెంకటకృష్ణ, యడ్లపల్లి శ్రీనివాసులునాయుడు, కూరపాటి భక్తవత్సల నాయుడు, కే వినోద్ కుమార్ పాల్గొన్నారు

లింగంగుంటలో..

సోమశిల: అనంతసాగరం మండలం లింగంగుంట సచివాలయం పరిధిలో బుధవారం ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మండల సచివాలయ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీఓ మధుసూదన్‌రావు మాట్లాడుతూ నాలుగున్నర ఏళ్ల కాలంలో రూ.14 కోట్లు ప్రజల ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయ కన్వీనర్ బాలకృష్ణారెడ్డి, ఇనగలూరు సర్పంచ్ వెంకటరమణారెడ్డి, బెడుసుపల్లి సర్పంచ్ నరసింహలు, ఎంఎల్‌ఓ మధుసూదన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అల్లంపాడు సచివాలయం పరిధిలో..

మర్రిపాడు: మండలంలోని అల్లంపాడు సచివాలయం పరిధిలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాలు డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అల్లంపాడు సచివాలయం పరిధిలో రూ.13 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో అందజేశారని వివరించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ మస్తాన్‌ఖాన్, సచివాలయ కన్వీనర్ షేక్ మౌలాలి, ఉప సర్పంచ్ వెంగళరెడ్డి, నాయకులు చంద్రా నారాయణస్వామి, గంగినేని విజయ్‌కుమార్, కత్తి పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాలు ఇళ్లకే చేరాలంటే జగన్ రావాలి

ఆత్మకూరు: నాలుగున్నరేళ్లుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల,మతాలకు అతీతంగా, అర్హతే ప్రమాణికంగా లబ్ధిదారులకు ఇళ్ల వద్దకే సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని, భవిష్యత్‌లోనూ రావాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి పదవి చేపట్టాలని, ఇందుకు ప్రజలు అందరూ ఆశీర్వదించాలని పలువురు వక్తలు అన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలోని వీఆర్‌ఓ సచివాలయం పరిధిలో బుధవారం ఆంధ్రకు జగన్‌కు ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ బి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎంఎం అంకయ్య, కౌన్సిలర్లు నోటి విజయజ్యోతి, తుమ్మల త్రివేణి, కె రమాదేవి, ఎం రాజశేఖర్, మహబూబ్‌బాషా, పి పెంచలయ్య, పార్టీ నాయకులు కె చిన్నపరెడ్డి, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, ముజీబ్, వెంకట సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగన్‌తోనే సాధ్యం

దుత్తలూరు: ప్రస్తుతం అమలవుతోన్న పథకాలన్నీ కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని బోడవారిపల్లిలో జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ రామిరెడ్డి కొండారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనరు అన్నంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు దొంతిరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు రామిరెడ్డి విజయ్, బంకా వెంగళరెడ్డి, బంకా ప్రసాద్, ఎంపీడీఓ సాయిప్రసాద్ పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి

కలిగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి తెలిపారు. బుధవారం పెద్దకొండూరులో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి బొల్లినేని వెంకటసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో రాష్ట్రం సస్యశ్యామలం

అల్లూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని వైఎస్సార్‌సీపీ అల్లూరు టౌన్ అధ్యక్షుడు దండా కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక అల్లూరు–4 సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన సేవలు, సంక్షేమం, అభివృద్ధిపై ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భక్తవత్సలరెడ్డి, రమేష్‌రెడ్డి, మునిరాజ్, వీరయ్య, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమ ఫలాలు

వరికుంటపాడు: రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు సీఎం అందించడం సాధ్యమని వరికుంటపాడు సొసైటీ డైరెక్టర్ జి.రామాంజనేయులు, జేసీఎస్ కన్వీనర్ బి.వెంకటేశ్వరరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ షేక్ అలీ అహ్మద్ అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం.నారాయణమ్మ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం.శ్రీనివాసులు, మండల కో–ఆప్షన్ సభ్యులు షేక్ జిలానీబాషా, నాయకులు ఎం.తిరుపతినాయుడు, ఆవులయ్య, బత్తిన కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన

కొండాపురం: రాష్ట్రంలో ప్రజారంజకంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తున్నారని గుడవళ్లూరు సొసైటీ అధ్యక్షుడు కర్తం శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని చింతలదేవిలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా నాలుగున్నరేళ్ల పాటు అందించిన పాలనను, గతంలో చంద్రబాబు పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలన్నారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిమ్మిలి రవీంద్ర, జేఏసీ కన్వీనర్ యారం నరసింహరావు, ఈఓపీఆర్‌డీ నారాయణ, ఏఓ శేషసాయి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, వైఎస్సార్‌సీపీ నేతలు ఒరుగంట నరసింహారావు, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.



మర్రిపాడు: సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



బిట్రగుంట: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు



సోమశిల: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎం జగన్‌తోనే ప్రగతి సాధ్యం

బిట్రగుంట: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర ప్రగతి, పేదల సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు అన్నారు. బోగోలు–3 సచివాలయం పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. రఘు మాట్లాడుతూ బోగోలు–3 సచివాలయం పరిధిలోనే నాలుగున్నరేళ్ల కాలంలో అభివృద్ధి కార్యక్రమాలకు రూ.21.51కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే మళ్లీ పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తూపిరి పెంచలయ్య, తుమ్మల రమణయ్య నాయుడు, మేకల శ్రీనివాసులు, మునగాల జనార్దన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



దుత్తలూరు: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరణ



కలిగిరి: పెద్దకొండూరులో..



అల్లూరు: డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరణ



వరికుంటపాడు: తిమ్మారెడ్డిపల్లిలో..



కొండాపురం: చింతలదేవిలో జెండా ఆవిష్కరణ